అనుక్షణం
ఆడదాన్ని
చిన్నచూపు చూసే
ఈ సమాజం
మారేదెప్పుడు?

# అయ్యో ఆడపిల్లా?

డా. సోమిరెడ్డి
జయప్రద
కథ

"సిస్టర్ ఏం పాప?" అప్పుడే కాన్పయిన సాహిత్య బలహీనస్వరంతో అంది.

"ఏ పాపయితే ఏమ్మా అలసిపోయావు పడుకోమ్మా ఇక" సాహిత్యకు చీర కట్టడం పూర్తిచేసి అంది సిస్టర్ మేరీ.

"ఆడ పాప అవును కదూ సిస్టర్" దిగులుగా అడిగింది సాహిత్య.

"మంజులా సిస్టర్ ఆ బేబీ ట్రే ఇలా అందుకోండి" కాన్పు అయ్యాక అక్కడ వున్న ఇన్‌స్ట్రుమెంట్స్ సర్దుతూ అడిగింది మేరీ.

"చెప్పండి సిస్టర్" సాహిత్య మరలా అడిగింది.

"ఆ... ఆడపిల్లేనమ్మా శుక్రవారం మహలక్ష్మి పుట్టింది" అక్కడకొచ్చిన మంజుల సిస్టర్ పాపను తీసుకెళ్ళి వెయిట్ చూడ్డానికి రెండడుగులు ముందుకేస్తూ చెప్పింది.

"శుక్రవారం పుడ్తే మహలక్ష్మా మీకు బాగా తెల్సే అయితే ఇది నాకు రెండవ మహలక్ష్మి అన్నమాట" అలా అన్న సాహిత్య జోక్ అడుగున కొండంత నిరాశ.

"మీరు చాలా అదృష్టవంతురాలు" బెడ్‌షీట్ మారుస్తూ అంది మేరీ.

"అలా కాకపోతే ఇంకెలా ఓదారుస్తారే సిస్టర్"

"ఓదార్పుకాదు. నిజం... మీరనుకుంటున్నారుగానీ ఆడపిల్లలకున్న అభిమానం తల్లిదండ్రులమీద మగపిల్లలకుండదు" ఫ్లాస్క్‌లో కాఫీ గ్లాసులో పోసి సాహిత్యకు తాగిస్తూ అంది మేరీ సిస్టర్.

"నిజమే కానీ సిస్టర్ ఈ సమాజంలో ఆడపిల్లలకు పెళ్లి చేయాలంటే మాటలా?" నిస్పృహగా అంది.



''మీ పాపకు పెళ్లి వయస్సు వచ్చేటప్పటికి ఎదురుకట్నం ఇస్తారేమోలేవమ్మా ఎవరు చూడొచ్చారు. ఇలా తిరగండి పాపను చూడండి'' పాప వెయిట్ చూసి స్నానం చేయించి తీసుకొచ్చిన మంజుల సిస్టర్ అంది.

''ఎందుకులే చూడ్డం''

''ఆయమ్మా ఇంకో మెకిన్‌టాష్ తెచ్చిపెట్టు. ఇదిగో ఇక్కడ రక్తపు మరక వుంది. శుభ్రం చేసేసి

నువ్వెళ్లిపో. డే డ్యూటీ ఆయా వచ్చేసింది కదా!''

''అలాగేనమ్మా!'' అనేసి అక్కడున్న మైలబట్టలు వరండాలో బక్కెట్‌లో వేసి రూమ్ శుభ్రం చేసి వెళ్లిపోయింది ఆయమ్మ.

''ఈసారి మగపిల్లాడు పుడ్తాడని చాలా ఆశపడ్డాను సిస్టర్''

''మీరిప్పుడింకేమీ ఆలోచించకుండా పడుకుని నిద్రపోండి'' ఒకేసారి మంజుల, మేరీ ఇద్దరూ అన్నారు.

''ఏమిటి సిస్టర్ ఏమంటోంది మా సాహిత్య మేమెవ్వరమూ దగ్గర లేకుండానే కాన్పయి పోయిందే'' టిఫిన్ ఫ్లాస్క్, టీపాయ్ మీద పెడ్తూ అంది విజయ.

''లేబర్‌రూమ్‌కి తీసుకెళ్లే వ్యవధికూడా లేకుండా బెడ్‌మీదే కాన్పయిపోయింది. ఆడపిల్ల పుట్టిందని బాధపడ్తున్నారు''

''బాధా! ఎందుకు బాధ రేపు నిన్ను చూడబోయేది ఈ చిన్నారి తల్లే రేపు నువ్వు కనబోయే పుత్రరత్నంకాదు. ఏదీ పాప?''

''మేమూ అదే చెప్తున్నామమ్మా. పాపని ప్పటికీ చూళ్లేదు''

ఉయ్యాల్లో పడుకోబెట్టిన పాపను తీసి విజయకందిస్తూ అంది మంజుల సిస్టర్. మాకు డ్యూటీ పూర్తయిపోయింది. మేమింక వెళ్తామమ్మా''

''థాంక్సండీ మీకు మేమెవ్వరం లేకపోయినా...''

''అది మా డ్యూటీ కదమ్మా... వస్తామమ్మా'' అంటూ ఇద్దరూ వెళ్లిపోయారు.

''నీకేం వదినా మగపిల్లల్ని కని ఎన్ని కబుర్లన్నా చెప్తావు. ఈయనేమో ఇద్దరు బిడ్డలు చాలని మొండికేస్తున్నారు. పున్నామ నరకంనుండి రక్షించడానికైనా ఒక మగ నలుసుండాలంటే వింటారా?!'' పాపను చేతిలోకి తీసుకుంటూ అంది సాహిత్య.

''పున్నామ నరకం ఎక్కడుందే తల్లీ అలాంటి నరకం ఏదైనా వుంటే అల్లరి చిల్లరి మగపిల్లవాడు కడుపున పడ్డప్పుడే అదీ సృష్టించబడుతుందికానీ మాట్లాడకు కళ్లు మూసుకుని నిద్రపో'' సింధూర చేతిలోని పాపను తీసుకుని సుతారంగా ముద్దుపెట్టుకుని ఉయ్యాలలో పడుకోబెట్టి అంది విజయ.

సాహిత్య మాట్లాడలేదు.

కోపం వచ్చిందా సాహీ! ఆడ - మగ తేడాని చూపవద్దని చెప్తున్నానంతే మనల్ని మనమే కించపర్చుకోకూడదు సాహీ!''

''మనల్ని మనం కించబర్చుకోకూడదా! మా అన్నయ్య నిన్ను ఎప్పుడూ కించబర్చలేదా వదినా?''

''చూడు సాహీ! మీ అన్నయ్య నన్ను కించబర్చడంలేదని నేను అబద్ధం చెప్పను. ఆడదేకదా ఏమన్నా పడుంటుంది అత్తగారింట్లో అనే సమాజంలో పెరిగారాయన. సాంప్రదాయాల ఉచ్చులో బిగుసుకుపోతోంది. ఈనాటి ఆడపిల్ల కాదనను కానీ ఈసాంప్రదాయాలీనాటివి, రేపిలాగే వుంటుందని మనమెందుకనుకోవాలి? కిటికీలోనుండి ఎండ పడ్తుంటే కిటికీ తలుపులు మూస్తూ అంది విజయ.

''అంతేనంటావా?'' దుప్పటి ప్రక్కకు జరుపుతూ అంది సాహిత్య.

''ఓలమ్మో... ఓలమ్మో... మా సాయిత్తెమ్మకు అప్పుడే పసవం వచ్చినాదా విజయమ్మ తల్లో! ఏది బిడ్డ ఇటియ్యి ఓరి... ఓరి... ఓరి... ఔరా ఎంత ముద్దొస్తుందో! అరె

మల్లా ఆడపిల్ల!'' లక్ష్మమ్మ గాలి దుమారంలా రూమ్‌లోకొచ్చి పాపనెత్తుకుంది.

''ఏమే లక్ష్మీ! ఆడపాపయితే ఏం నువ్వు ఆడదానివి కావా! నేను ఆడదాన్ని కానా? మగవాళ్లతో సమానంగా నేనుద్యోగం చెయ్యడం లేదా? నువ్వు పనిపాటలు చెయ్యడం లేదా?

''సేత్తున్నాం తల్లీ సేత్తున్నాం కానీ సమానమని సెప్పబాక!''

''ఏం ఎందుకని ఇద్దరూ సమానంగా సంపాదించడంలేదూ!'' విజయ రెట్టించింది.

''సంపాదిత్తాం కాదనెట్టా సెప్పను కానీ తల్లో! ఆడెలా సెపితే అలా సేయాలా వద్దా?'' నిలదీసింది లక్ష్మమ్మ.

''ఎందుకు చేయాలి? నువ్వు చెప్పినట్టు మీ ఆయనెందుకు సేయకూడదు?''

''ఆడింటికి తాగకుండా వత్తే సాలు నన్ను కొట్టకుంటే సాలు ఆడేమీ నా మాటినక్కర్లే'' బొడ్లో తమలపాకులు తీసి ఒక పలుకు కలిపి నములుతూ అంది లక్ష్మమ్మ.

''ఇద్దరూ సమానమంటున్నావే మరి ఆఫీసునుండి రాగానే నువ్వే ఎందుకు వంటచేయాలి? అన్నయ్య చెయ్యొచ్చుగా'' సాహిత్య నవ్వుతూ వదిన్ని అడిగింది.

''అట్టా అడుగు సయిత్తెమ్మా'' నోటినిండా తమలపాకు వుంచుకుని అంది లక్ష్మమ్మ.

''మీ అన్న ఉత్త సుద్ద బుద్దావతారం. వంట చాతకాదు పాపం జాలిపడి వంట చేస్తున్నానంతే'' పకపక నవ్వుతూ అంది విజయ.

''నవ్వులాటకానీ నిజం చెప్పు వదినా? నీకెప్పుడూ అన్పించదా నేనొక్కదాన్నే వంటెందుకు చేయాలని?''

''ఎందుకనిపించదూ. మహా చక్కగా అనిపిస్తుంది. ఒళ్లు హూనమై సిటీ బస్సుల్లో ఇంటికొచ్చేసరికి హాఫ్‌డే లీవ్ తీసుకని చిదానందంగా శేషపాన్పేసుకున్న మొగుణ్ణి చూసినప్పుడు ఎవరికి మాత్రం అన్పించదూ! ఇంటికొచ్చేసరికి ఎంచక్కా మొగుడు మహాశయుడు వండి పెడ్తే బాగుణ్ణని''

## తాడా? పేడా?



ఆదివాసులు మర్రి ఊడలను, చెట్ల వ్రేళ్లను ముడిపెట్టి త్రాళ్లుగా వాడేవారు. జంతు చర్మాలను ముక్కలుముక్కలుగా చేసి, వాటితోను, చెట్ల బెరడులకు ఉండే పీచులతోను త్రాళ్లను తయారుచేసేవారు. ఈజిప్టు దేశీయులు ఎండిన కొన్ని కాయల పీచులతో తాళ్లు తయారుచేసేవారు. ఫిలిప్ దేశంలో ఎబాకా అనే మేలుజాతి చెట్టునుండి త్రాళ్లను తయారుచేస్తారు. ఈ చెట్టు పీచును సాధారణంగా మనిలా జనపనార అని పిలుస్తారు. మెక్సికో దేశీయులు కొబ్బరి పీచునుండి త్రాళ్లను చేస్తారు. ఫ్లాక్స్ అనే చెట్టునుండి కూడా తాళ్లు తయారుచేస్తారు. కాని దీని ఖరీదు ఎక్కువ. సుమారు 19వ శతాబ్దం వరకు త్రాళ్లను చేతితోనే తయారు చేసేవారు. కోనసీమలో కొబ్బరి పీచుతో తయారుచేసిన త్రాళ్లు చాలా అందంగా వుంటాయి.

– డి.పి. సత్య

''ఆ మాట మా అన్నయ్యనెప్పుడైనా అడిగావా వదినా?'' నవ్వుతూ అడిగింది సాహిత్య.

''అధ్ధదీ అట్టా అడుగు సాయిత్తెమ్మా'' నోటినిండా తమలపాకు వుంచుకుని అంది లక్ష్మమ్మ.

''అడగలేదు. నిజంగానే అడగలేదు సాహీ! ఎందుకో తెల్సా? నేను మగాణ్ణి అనే అహం అతనిలో ఇంకా పోలేదు. అతనిచ్చే జవాబుకూడా నాకు తెల్సు కనుక అడగలేదుకానీ. ఆ రోజొస్తుంది. తనకై తానే మగాడు తన అహంకారంలో అర్థంలేదని తెల్సుకునే రోజొస్తుంది. తప్పక వస్తుంది సాహీ! అప్పుడాడపిల్లలు అర్థంలేని సాంప్రదాయాల్ని మన్నించాల్సిన అవసరం వుండదు. నాకా నమ్మకం వుంది'' సడన్‌గా సీరియస్ అయిపోయి అంది విజయ.

''నాకా నమ్మకంలేదొదినా అనాదినుండీ ఆడపిల్ల ఆచారాల వలయంలో చిక్కుకుపోయి సుఖపడడంలేదు''

''ఫెమినిజం వద్దు సాహీ! మన కళ్లముందే మగాడు ఎంత మారలేదు. ఒక శతాబ్దం క్రితం మన బ్రతుకులిలా వున్నాయా? ఆలోచించు... కాన్పయి గంటన్నా కాలేదు ఇప్పుడు కాదు రేపు తీరిగ్గా డిస్కస్ చేసుకుందాం పడుకో... నీరసంగా వున్నావ్''

''నీరసం ఏమీ లేదులే ఆడపిల్లని దిగులేకానీ... నన్నట్టే శ్రమపెట్టకుండా భూమ్మీద పడిందిలే పాపం''

''ఛ... అలా అనకు సాహీ... సాహీ అలా వెళ్లేది డాక్టర్ మధూ కదూ''

''ఆ! అవునొదినా''

''వుండుండు ఇప్పుడే వస్తాను''

''డాక్టర్ మధుబాల ఇక్కడికే వస్తోంది వదినా లేవకు కూర్చో''

వస్తున్న డాక్టర్‌ని చూస్తూ అంది సాహిత్య.

''ఏమ్మా! డెలివరీ బెడ్‌మీదే అయిపోయిందంట. బావుందా'' రెండు నిమిషాల తర్వాత డాక్టర్ మధుబాల వచ్చి అడిగింది.

''బాగుంది'' అని అంటున్నా సాహిత్య చెయ్యి తీసుకుని పల్స్ చూశాక,

''అరె విజయా! నువ్వా ఎవరో అనుకున్నాను. ఇంకా ఆఫీస్‌కెళ్లలేదా?'' విజయను చూసి అంది డాక్టర్ మధుబాల.

''ఆఫీసుకు సెలవుపెట్టాను మా సాహిత్యం డెలివరీ అయిందిగా''

''అయితే ఇక్కడే వుంటావా?'' అరగంట తర్వాత వస్తాము''

వెళ్లబోతూ అంది డాక్టర్ మధుబాల.

''అర్జెంట్ ఆపరేషన్ ఏమీ లేకుంటే కాస్సేపు కూర్చోకూడదూ! మరలా ఇంటికెళ్లి పాపకేమి కావాలో అన్నీ తేవాలి'' స్నేహితురాలి చెయ్యి పట్టుకుంది అంది విజయ.

''ఆపరేషన్ కాదు సెక్స్ డిటర్మినేషన్‌కి ఒక పేషెంట్ వచ్చింది. అమ్నియో సెంటిసిస్ చేయాలి. ఆ పేషెంట్ తొందరపడ్తోంది. ఆడపిల్లేమోనని టెన్షన్ పాపం''

''ఓ ఆ గొడవేనా అవునూ! ఈ అమ్నియోసెంటిసిస్ చేసి దేశాన్ని అధోగతి పాలుచేస్తున్నారే మీరు''

''ఇదేమి అభియోగమే తల్లీ మధ్యలో దేశానికి నేను చేస్తున్న నష్టమేమిటి?''

''నష్టమా, నష్టమున్నరా ఇలా ఎడాపెడా టెస్టులు చేసేసి ఆడో మగో చెప్పేస్తే ఎవరమ్మా

ఎవరు ఇక ఆడపిల్లల్ని కనేది? ఆడపిల్ల అనగానే వద్దనుకుని తీయించుకుని అవతల పారేయరూ!''

''పోన్లే అప్పుడయినా ఆడపిల్లకు వాల్యూ పెరుగుతుంది'' నవ్వుతూ అంది.

సాహిత్యకూడా నవ్వింది

''నిజమే విజయా! ఇద్దరూ మగ పిల్లలయినా వూర్కుంటున్నారు. రెండో కాన్పు ఆడపిల్లయితే మాత్రం వెంటనే అబార్షన్ చేయించేసుకుంటున్నారు.''

''అసలు గవర్నమెంట్ ఈ టెస్ట్‌ని లీగలైజ్ చేసిందా?''

''లేదు. పుట్టబోయే బిడ్డకు అవకరాలేమయినా వున్నాయా అని చూసే టెస్ట్ ఇది. దాంతోనే సెక్స్ తెలుస్తుంది. అంతేగానీ, ఆడో మగో చెప్పమనలేదు గవర్నమెంట్... వస్తానూ... అరగంటలో వస్తాను. వెళ్లకు'' అనేసి హడావిడిగా వెళ్లిపోయింది మధుబాల.


''ఆ వాటాన సదువులు సదివి డాకటరమ్మ అవ్వాలిగానీ ఆడపిల్ల పుడితేమాతరం ఏటి'' బయటకెళ్లిన లక్ష్మమ్మ లోపలికొస్తూ అంది.

''ఆమెకూడా ఇంటికెళ్లి వంట చేయాల్సిందే. భర్తకీ పిల్లలకూ అన్నీ సమకూర్చాల్సిందే'' సాహిత్య లక్షమ్మ వైపు చూస్తూ అంది.

''ఏటో.. ఏటోలేమ్మా నేనొత్తాను. అదిగో మా ఇంటి నాలుగో గుడిసెపిల్ల కింద కనిపిస్తే మాటాడుతూ వుండిపోనాను. కూలికెళ్లే టయిమ్ అయినాది. దారిలో సేప తీసుకెళ్లి పులుసు చేసెట్టకపోతే తాగొచ్చి నా ఒల్లు పులవగొట్టేత్తాడు. వస్తానమ్మగోరూ'' అంటూ వడివడిగా వెళ్లిపోయింది ఒకప్పుడు విజయ ఇంట్లో పనిచేసిన లక్ష్మమ్మ.

''ఈయన వస్తానన్నారు రాలేదేమబ్బా? వస్తే నేనెళ్లి పాపకు, నీకు కావాల్సినవన్నీ తెస్తామనుకుంటే...''

''అన్నయ్య వస్తారులే వదినా అయినా అప్పుడే పాపకేమి కావాలి? పెద్ద పాప... నాప్‌కిన్, ఫ్రాక్ అన్నీ



తెచ్చాలే .. అయినా వదినా! ఒక మగనలుసెనవ్వకూడదూ. మరలా కూతురు పుట్టకుంటే'' నిట్టూర్చింది సాహిత్య.

''ఇక మాట్లాడకుండా రెస్ట్ తీసుకో... అరె నూరేళ్లాయుష్షు ఇప్పుడే మీ గురించి అనుకుంటున్నాము'' భర్త చేతిలో పేపర్ అందుకుంటూ అంది విజయ సంభ్రమంగా.

''ఏమనుకుంటున్నారు తిట్టుకుంటు న్నారా? పాపటకదా ఏదీ చూడనీ'' నవ్వుతూ ఉయ్యాల దగ్గరకు నడిచాడు శ్రీరామ్.

''పాపే అందుకే మిమ్మల్ని తిట్టుకుంటు న్నాము''

''పాపయితే మధ్యలో నన్ను తిట్టుకోవడ మెందుకోయ్''

''పాప పుట్టిందని దిగులు పడ్తోంది సాహిత్య. మీ మగజాతికి బలైపోతుందని'' చిరునవ్వుతో అంది విజయ.

''స్టాప్... స్టాప్ ఏవిటీ అపనిందలు మొన్న వినాయక చవితి రోజు నెలవంకనుకూడా చూడలేదే? ఆ... ఆ... బాగుందోయ్ పాప అంతా మేనమామ పోలికట అంటే నా పోలికలు''

''మీ పోలిక వస్తే పర్వాలేదు. మీ బుద్ధులు రాకుంటే చాలు'' మాటల్లో కరుకుదనం, కళ్లల్లో కొంటెతనం.

''ఆ నా బుద్ధులు... నా బుద్ధులకేమి టంట?''

''ఐ మీన్ మీ మగజాతి బుద్ధులు. ఆ సుపీరియారిటీ కాంప్లెక్స్ అదీ... అది రాకపోతే చాలనీ...'' సాగదీసింది విజయ.

''సుపరియారిటీ కాంప్లెక్స్ యు మీన్ ఆధిక్యతా భావం. అది మాకై మేము సృష్టించింది కాదోయ్ పెద్దవాళ్ల సాంప్రదాయాల్లో లిఖించబడిందంతే. ఇంకా బాగా చెప్పాలంటే మీ ఆడవాళ్లున్నారు చూడు... వాళ్లు వాళ్లు సృష్టించారు.

''ఏవిటీ?''

''ఆ ... అలా చూడకు. మీ ఆడవాళ్లే మిమ్మల్ని కించపరుస్తున్నారు. మమ్మల్ని ఆకాశానికెత్తేస్తున్నారు. మీరు ఇష్టపడి, ముచ్చటపడి ఆ సింహాసనాన్నిస్తున్నప్పుడు మాకు మాత్రం అన్పించదా ఆ సింహాసనాన్ని ఎక్కి కూర్చోవాలని'' నవ్వి పాపనెత్తుకుంటూ అన్నాడు.

''ఏం కాదు'' తల అడ్డంగా తిప్పింది విజయ.

''కాదూ! మొన్న నేను చూస్తూనే వున్నాను. నువ్వు పాపని మంచినీళ్లు తెమ్మని అడిగావు. పాప అన్నయ్యనడగరాదా అంటే నువ్వేమన్నావు... వాడు మగాడు వాడితో నీకు పోటీ ఏంటి అన్నావు గుర్తు తెచ్చుకో''

''ఏమిటో కోపంలో...'' నసిగింది విజయ.

''కోపంలో అయినా నీ స్వంత అభిప్రాయమే కదా! పోనీ అది వదిలెయ్‌గానీ పెళ్లప్పుడు కట్నం అడిగిందెవరు? మా నాన్నగారా? కాదు మా అమ్మ. లాంఛనాలడిగిందెవరు. నేను కాదు'' చిన్నగా నవ్వి సాహిత్యవైపు తిరిగి.

''ఏం సాహిత్యా నువ్వేకదూ ఆడబడుచు వెండిగిన్నె, కుంకుమభరిణె, కాటుక భరిణ బరువుగా వుండాలని చెప్పి పంపలేదూ! అదేదో బడి కట్టుమాటలో... ఏం మాట్లాడరిద్దరూ?...''

''ఏదో పెళ్లిళ్లల్లో అలాంటిది సహజం'' చిన్నగా అంది సాహిత్య.

''పెళ్లిళ్లలో జరిగాయంటావు ఓకె. అది వదిలేస్తే దీని సంగతి చెప్పు. విజ్జీ మీ పిన్ని వాళ్లు

వంట మనిషిని పెట్టుకున్నప్పుడు 'ఏం మారిపోయాయండీ రోజులు ఆడమనిషికంటే మగాడు ఏం గొప్పగా చేస్తాడని వంటలు?''

తల వంచుకుంది విజయ.

''అలా తలొంచుకోవద్దులే ఊర్కే అంటున్నాను. మన సమాజంలో మగవాడి ఆధిక్యత ఎందుకు దినదిన ప్రవర్ధనామవుతోంది. అనే దానికి చెప్తున్నానంతే''

పాపను విజయ చేతికందించాడు శ్రీరామ్.

''అంతా ఆడవాళ్లమీదకు నెట్టకన్నయ్యా. ఈ సాంప్రదాయాలు మాలో జీర్ణించుకుపోయి తెల్సీ తెలియని వయస్సులో స్వార్థంతో నేనలా అడిగి తప్పే చేసుండొచ్చు.

భార్యల్ని పురుగుల్లా చూసి వాళ్ల అభిప్రాయాల్ని గౌరవించడం నామోషీ అనుకునే మగవాణ్ణికూడా ఈ సమాజం గౌరవిస్తుంది. దాని గురించి మాట్లాడవేం?''

''చెప్పేకదమ్మా మగవాడిని మీరే సింహాసనంమీద కూర్చోబెడుతున్నారు. నా బోటివాళ్లు దక్కిన సింహాసనంమీద కొద్దిరోజులైనా కూర్చుని ఆనందిద్దామంటే మనదేం పోయింది అనుకుంటున్నాం చెల్లెమ్మా. నువ్వు చెప్పావే అలాంటి మగవాళ్లు ఆ సింహాసనం శాశ్వతమనుకుని నిరంకుశులమవుతున్నారంటే!

''మాటిమాటికీ సింహాసనం అనకన్నయ్యా ఈ సమాజంలో మమ్మల్ని వీక్ సెక్స్‌గా తీసిరేసినదాంట్లో మగవాడి పాత్ర లేదంటావా?''

''వుందమ్మా లేదని ఎవరంటున్నారు? కానీ నష్టపోతున్న జాతి మీది. మేల్కోవాల్సింది మీరు''

''మరలా మమ్మల్ని అంటున్నావు'' కాస్త నిష్ఠూరంగా సాహిత్య.

''అంటానమ్మా తప్పక అంటాను ఇంటర్ పరీక్షల్లో మీ పెద్దబావగారి పెద్దమ్మాయికి ఫస్ట్‌క్లాస్ వచ్చినా, డిగ్రీ కోర్సులో ఎందుకు చేర్చారు? అదే ఆయన కొడుకుని అత్తెసరు మార్కులతో పాస్ అయినా డొనేషన్ కట్టి బి.ఇ.లో ఎందుకు చేర్చారు? అలా ఎందుకు తేడా చూపించారని మీ

## మర్యాద




''రేపు మీ ఇంటికి సతీసమేతంగా భోజనానికి వస్తారా''
తన మిత్రుడితో అన్నాడు గోపాలం.

''అలాగే కానీ ఓ వంద రూపాయలివ్వు''

''ఎందుకురా?''

''ఫస్ట్ టైం మా ఇంటికొస్తున్నావ్. మంచి మర్యాద చెయ్యాలి కదరా?''

\- కలపర్తి సత్యం (ఏలూరు)

బావగారితో ఎందుకు వాదించలేదు నువ్వు.''

''ఎందుకు వాదించాలన్నయ్యా ఆ పిల్ల చదివి డిగ్రీ వున్న అబ్బాయిని తెచ్చి పెళ్లి చేయాలంటే అంతకంతకు రెట్టింపు కట్నం ఇవ్వాలి ఈ సమాజంలో ఈ కట్నాల దురాచారం పొందే ఆడపిల్లను చదివించమని సలహా ఇవ్వను.''

''వెల్‌సెడ్ ఆడబిడ్డా! నిజంగా బాగా చెప్పావు''

''సారీ ఆడపిల్లలకు కూడా మగపిల్లవాడితో సమానంగా ఆస్తిహక్కు ఇస్తే కట్నం సమస్యే వుండదు. ఆడపిల్లకొచ్చే ఆస్తిని చూసి ఎవరిష్టప్రకారం వాళ్లు చేసుకుంటారు. అప్పుడాడపిల్లలకు కట్నం తక్కువయి పెళ్లి సంబంధాలు కుదరడంలేదనే అవమానమున్నా తప్పుతుంది.''

''మీరు చెప్పింది అక్షరాలా నిజం ఆస్తిహక్కు వస్తే అప్పుడు మీరు సమానంగా బిడ్డల్నికూడా కనాలి'' చిలిపిగా అంది విజయ.

''అప్పుడు మాకూ ఎంచక్కా మెటర్నిటీలీవ్ దొరుకుతుందోయ్.''

''అవును సంబడం. అదొక్కటే మాకున్న ప్రివిలేజ్''

''భలేదానివే లేడీస్ ఫస్ట్ అని డిన్నర్స్‌లో మొదటి బంతి మీది. బస్‌లో సీట్‌కు కూడా పెళ్లిళ్లల్లో ఆడవాళ్లకు ఇచ్చిన ప్రాధాన్యత మాకిస్తున్నారా చెప్పండి''

''చాలు చాలు పెద్ద పెద్ద విషయాల్లో మాకు ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇస్తున్నట్లు చెప్పకండి.''

''విన్నావా సాహీ! అనవసరపు స్పెషాలిటీస్ మనకెందుకు? మగవాళ్లు ముందుగా తింటే ఆడవాళ్లకు లేకుండా తినేస్తారని భయంగానీ...''

''ఎందుకు చెప్పడో దీనా మగాడుకదా? పైగా మగపిల్లాడి తండ్రికదా!'' అన్న వైపు కాస్త చురుగ్గా చూస్తూ అంది సాహితి.

''సరదాకన్నానులేమ్మా బాధపడకు రోజులు మార్తాయి. మగవాడు మార్తాడు. కానీ ఎప్పుడు? కోప్పడకు మీరు మారినప్పుడు. నిజం మీరు మారినప్పుడు మగాడికి ఒకరూలు, ఆడదానికి ఒక రూలు మీరు వంటించినప్పుడు - భర్తను మందలిస్తున్న భార్యను మరో ఆడది సమర్థించినప్పుడు ఆడదాని కన్నీటిని మరో ఆడది తుడిచినప్పుడు, నా కొడుకు అనే పాశంనుండి తల్లి బయటపడినప్పుడు, వంచించబడ్డ కోడలిని అత్త అక్కున చేర్చుకున్నప్పుడు అప్పుడు అప్పుడు చెల్లెమ్మా మా మగమహారాజులు సింహాసనం దిగాల్సిందే. అప్పుడు నీలా దిగులుగా కూర్చుని ఆడపిల్ల పుట్టిందని ఏడ్వక్కరలేదు. మీకోసం మీరు కష్ట నిష్ఠూరాలనెదుర్కొని మగవాడి ఆధిక్యతను పడద్రోయడానికి కృషించండి. అప్పుడే అప్పుడే మీరు సుఖపడగలరు'' ఆవేశంగా అంటున్న శ్రీరామ్‌వైపు వింతగా చూసింది విజయ.

''అంటే... అంటే తన భర్తనలా సింహాసనంమీద కూర్చోబెట్టింది తనేనా...'' ఆలోచనలో పడిపోయింది.

నిజంగా అన్నయ్య చెప్పే రోజు వస్తే తను 'అయ్యో ఆడపిల్లా' అని తనలా తన బిడ్డలు అనుకోరు... సాహితిలో ఆడపిల్ల పుట్టిన అసంతృప్తి, దిగులు ఎగిరిపోయాయి.

O O O